# 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**వలిగొండ, జూన్ 23 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం వెంటనే గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేయాలని ఇంటి స్థలం లేని వారికి ఇండ్లస్థలాలు ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,రైతు సంఘం జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డిలు కోరారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయం వద్ద జరిగిన ప్రజా సంఘాల పోరాట వేదిక సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామాల్లో పేదలకు నేటికీ ఇండ్లు లేవని ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేయాలని వలిగొండ మండలానికి 1500 ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారందరికీ ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసి వారికి కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయలేదని వెంటనే రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్ లోన్లను 2 లక్షలకు పెంచాలని నిరంతర ప్రక్రియ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్కూరి రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు మెరుగు వెంకటేశం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాధారపు మల్లేశం, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, మహిళా సంఘం నాయకులు కలుకూరి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నిక



**ఆత్మకూరు(ఎం), జూన్ 23 (మనం న్యూస్):** కూరెళ్ళ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎన్నికల అధికారి మారోజు శ్రీనివాసచారి, పాత కమిటీ అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి, కార్యదర్శి కప్పల నరసయ్య ఆధ్వర్యంలో జరిగినది. అధ్యక్షులుగా సుదగాని మల్లేశం, ఉపాధ్యక్షుడిగా బుర్ర జహంగిర్, కార్యదర్శిగా గణగాని శ్రీను, కమిటీ సభ్యులుగా ఎరుకల సోమయ్య, ఎరుకల సత్తయ్య, ఎరుకల మల్లయ్య, కప్పల వెంకటయ్య, వడ్లకొండ బిక్షపతి, బూరుగు నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సుధా గాని లక్ష్మయ్య, కప్పల బాలరాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ఆత్మకూరు(ఎం), జూన్ 23 (మనం న్యూస్)**: రెడ్ క్రాస్ సొసైటీ మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆత్మకూర్ మండల కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బ్రిలియంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి ఎస్ఐ చారి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. నూతన రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా ప్రతి కంతం పూర్ణచందర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా కె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, ఎండి నరసయ్య, జట్ట యాదగిరి, తడక హరినాథం, భాస్కరు, పి కృష్ణమూర్తి, పొన్న గాని జహంగీర్ గౌడ్, మురళీకృష్ణ, ప్రతి కంతం చెంతన్, కోరే శ్రీశైలం, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మి నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# షేక్ అబుమియా అకస్మిక మృతి



**త్రిపురారం, జూన్ 23 (మనం న్యూస్)** :త్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామానికి చెందిన షేక్ అబుమియా ప్రమాదవశాత్తు అకాల మరణం చెందడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి అతని పార్థివ దేహాన్ని దర్శించి తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొనతాలపల్లి సర్పంచ్ జొన్నలగడ్డ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, కామారెడ్డిగూడెం సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు నర్సింగ్ నాగయ్య, బి ఆర్ ఎస్ మండల నాయకులు జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంక్ అకౌంట్ వివరాలు నమోదు చేసుకోవాలి

భువనగిరి, జూన్ 23 (మనం న్యూస్): రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుకొనుటకు పెట్టుబడి సహాయం కింద తెలంగాణ ప్రభుత్వము రైతుబంధు పథకము వానాకాలం 2023 రైతుల బ్యాంక్ అకౌంట్ వివరాలు నమోదు చేయడానికి వ్యవసాయ శాఖ అనుమతి ఇచ్చినది. కొత్తగా పట్టేదారు పాస్ బుక్కు పొందిన రైతులు 18 జూన్ 2023 వరకు పాస్బుక్కులు పొందిన రైతులు వారి వారి పట్టాదారు పాస్ పుస్తకము బ్యాంకు ఎకౌంటు మొదటి పేజీ జిరాక్స్ ప్రతులను సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి రైతు వేదికలలో ఇచ్చి రైతుబంధు సహాయమును పొందగలరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలియజేశారు. దీనికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ జిరాక్స్ బ్యాంక్ ఖాతా మొదటి పేజీ మొబైల్ నెంబర్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని, మన జిల్లాలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులు 12,666 మరియు ఇంతకుముందు రైతుబంధు పథకం లబ్ధి పొందిన రైతులు రెండు లక్షల 54 వేల పదిమంది మీరు బ్యాంక్ అకౌంట్ చేంజ్ కరెక్షన్ చేపించుకోవాలనుకున్న ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకం పొంది బ్యాంక్ ఎకౌంటు ఐఎఫ్ఎస్సి కోడ్ నెంబరు ఇవ్వని రైతులు ఇప్పుడు వారి బ్యాంకు ఎకౌంటు పట్టదా పాస్ పుస్తకము సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రకాష్ ముఖర్జీ 70వ వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు(ఎం), జూన్ 23 (మనం న్యూస్):** డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ 70 వ వర్ధంతి వేడుకలు ఆత్మకూరు మండల బిజెపి కార్యాలయంలో శుక్రవారం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి బొబ్బల ఇంద్రా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి గౌడ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, కోల సోమేశ్ బోడ స్వామి, మల్లారెడ్డి, రమేష్ సేటు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.మల్లేపల్లి అంన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

.......అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి: సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి జూన్ 23(మనం న్యూస్) :** :అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌జ్ఞానేశ్వరి అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మోద్గులమల్లేపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకుశుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.....చిన్నారులకు ఆట-పాటలతో పాటు బొమ్మలతో విద్యబోధన చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ వసంతలక్ష్మి, ఆయా అనుష పాల్గొన్నారు.

# ఆస్తి పన్నును ఈ నెలాఖరు వరకు చెల్లించవచ్చు

**సూర్యాపేట టౌన్ జూన్ 23 మనం న్యూస్:**



పురపాలక సంఘానికి చెల్లించాల్సిన 2023-2024 మొదటి అర్థ సంవత్సర ఆస్తి, నల్లా, ఖాళీ స్థలాల పన్నులను వడ్డీ లేకుండా ఈ నెలాఖరు వరకు చెల్లించవచ్చునని, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వతేదీ నుండి బకాయి పన్ను పై నూటికి రూ. 2 చొప్పున వడ్డీ పడనున్నట్లు పేర్కొన్నారు.

